

ప్రచారంలో భాగంగా అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న వెంకటవీరయ్య

## సత్తుపల్లిని అద్భుతంగా తీర్చిదిద్దా..

- గతంలో ఇక్కడ గెలిచిన వారు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదు
- పెనుబల్లి మండల ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర

పెనుబల్లి, నవంబర్ 16 : సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దానని స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. మరోసారి తనకు అవకాశమిస్తే రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలుపుతానని అన్నారు. పెనుబల్లి మండలంలో గురువారం పర్యటించిన ఆయన.. అడవిమల్లెల, సూరయ్యబంజరతండా, కొండ్రుపాడు, పాతకారాయిగూడెం, కొత్తకారాయిగూడెం, వీఎం బంజర, గణేశునిపాడు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు తనకు ఎంతో ఆప్తులని, వారి కష్టసుఖాల్లో అన్ని వేళలా తాను పాల్పంచుకుంటున్నానని అన్నారు. అదే విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించానని అన్నారు. ప్రజలు వీటన్నింటినీ గమనించి ఈ ఎన్నికల్లో తనను ఆదరించాలని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందిన వారంతా ఎన్నెన్నో పదవులు అనుభవించినప్పటికీ ఇక్కడి అభివృద్ధి గురించి పట్టించుకోలేదని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వమే ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిందని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు లక్కినేని అలేఖ్య, చెక్కిలాల మోహన్‌రావు, సోమరాజు రామప్ప, చెక్కిలాల లక్ష్మణరావు, మందడపు అశోక్‌కుమార్, తడికమల్ల సీత, బెల్లంకొండ హైమావతి, చీకటి చిట్టెమ్మ, దొడ్డపునేని శ్రీదేవి, లక్కినేని వినీల్, తాళ్లూరి శేఖర్ రావు, చలపతిరావు, శేఖర్, వెంకటేశ్వరరావు, గామయ్య, చింతనిప్పు సత్యనారాయణ, కొత్తగుండ్ల అప్పారావు, చీకటి మోహన్‌రావు, దొడ్డపునేని రవి, కోమటి అలేఖ్య, ప్రసాద్, గువ్వల వెంకటరెడ్డి, నర్వోత్తమరెడ్డి, భూక్యా ప్రసాద్, లగడపాటి శ్రీను, గోదా చెన్నారావు, కొప్పుల గోవిందరావు, తడికమల్ల పాపారావు, గాదె రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే ముస్లింలకు మేలు

- తెలంగాణ వచ్చాక మైనార్టీల అభివృద్ధికి రూ.10,600 కోట్ల నిధులు
- ఉమ్మడి జిల్లాలోని పది చోట్లా మైనార్టీలు బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- ఆర్ఎస్ఎస్ భావజాలమున్న పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి బుద్ధిచెప్పాలి
- ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పకోలేని దుస్థితి కాంగ్రెస్ పార్టీది..
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

ఖమ్మం, నవంబర్ 16: కేసీఆర్ ప్రభుత్వంలోనే మైనార్టీలకు అనేక ప్రయోజనాలు చేకూరాయని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఎంతో మేలు కలిగిందని అన్నారు. తెలంగాణ వచ్చాక మైనార్టీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10,600 కోట్లు వెచ్చించిందని వివరించారు. మైనార్టీలను అన్ని విధాలా ఆదుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మైనార్టీ ప్రజలు కూడా అండగా ఉండాలని, ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో గురువారం పర్యటించిన ఆయన.. బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ నగరంలో రోడ్‌షో నిర్వహించారు. తొలుత బీఆర్ఎస్ జిల్లా కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పూర్తి ఆర్ఎస్ఎస్ భావజాలమున్న పీసీసీ చీఫ్ రేవంత్‌కు తెలంగాణ ప్రజలు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. తమ పార్టీ సీఎం అభ్యర్థి కేసీఆరేనని స్పష్టం చేశారు. కానీ ఇప్పటికీ ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని విమర్శించారు. కాంగ్రెస్‌లో 20 మంది సీఎం అభ్యర్థులున్నారంటూ ఆ పార్టీ నేతలే చెప్పుకుంటుండడం సిగ్గుచేటని అన్నారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత అనే భావనతోనే తాను కరీంనగర్‌లో మాట్లాడాను తప్ప ముస్లిం మైనార్టీలను తప్పుపట్టలేదని అన్నారు. తన వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని అన్నారు. ఖమ్మం గతంలో ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ఇక్కడి ప్రజలు ఆలోచించాలని కోరారు. అజయ్‌కుమార్ చాలా మంచి వారని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆయనకు గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆర్‌జేసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, పునుకొల్లు నీరజ, జహీర్ అలీ, ఖమర్, షౌకత్ అలీ, తాజుద్దీన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, చిత్రంలో మంత్రి అజయ్

## బీఆర్ఎస్‌తోనే మైనార్టీల అభ్యున్నతి: మహమూద్ అలీ

గత ప్రభుత్వాలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశాయని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ విమర్శించారు. కానీ వారి అభ్యున్నతికి తోడ్పడింది మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ ఎంపీ నామా నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మంలో గురువారం నిర్వహించిన రోడ్‌షోలో ఆయన మాట్లాడారు. ముస్లిం మైనార్టీలు అధిక సంఖ్యలో ఉన్న ఖమ్మంలో పువ్వాడకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే అన్నారు. ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయమన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పునుకొల్లు నీరజ, కూరాకుల నాగభూషణం, జహీర్‌అలీ, మక్బుల్, షౌకత్ అలీ, ఖమర్, తాజుద్దీన్, షకీనా తదితరులు పాల్గొన్నారు.



రోడ్‌షోలో మాట్లాడుతున్న అజయ్, చిత్రంలో మహమూద్

### బీఆర్ఎస్ గెలిస్తేనే..

## మరిన్ని సంక్షేమ పథకాలు

- పనిచేసే వాళ్లను ఆదరించండి.. మోసగాళ్లకు బుద్ధిచెప్పండి..
- కారేపల్లి ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్

కారేపల్లి, నవంబర్ 16: బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ గెలిస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయని ఆ పార్టీ వైరా నియోజకవర్గ బానోత్ మదన్‌లాల్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎంతోమంది అపరిచితులు వస్తుంటారని అన్నారు. ఈ క్రమంలో వారి మాయమాటలు వింటే మోసపోవడం ఖాయమని అన్నారు. అందుకని పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. అదే సమయంలో మోసగాళ్లకు బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో వచ్చిన తనను ఆదరిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. కారేపల్లి మండలంలో గురువారం పర్యటించిన ఆయన.. నానునగర్‌తండా, పాటిమీదగుంపు, బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, రేలకాయలపల్లి, జైత్రాంతండా, గేట్ రేలకాయలపల్లి, బోటితండా, టేకులగూడెం, తొడిదలగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడోసారి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, మరికొన్ని సరికొత్త పథకాలు వస్తాయని అన్నారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు శకుంతల, వాంకుడోత్ జగన్, రావూరి శ్రీనివాసరావు, పెద్దబోయిన ఉమాశంకర్, తోటకూరి పిచ్చయ్య, ఉన్నం వీరేందర్, హన్మకొండ రమేశ్, అడ్డగోడ ఐలయ్య, ఎస్కే గౌసుద్దీన్, ధరావత్ మంగీలాల్, అడప పుల్లారావు, బత్తుల శ్రీనివాసరావు, మాలోత్ కిశోర్, బానోత్ కుమార్, భూక్యా రమణ, శంకర్, ఎండీ హనీఫ్, తాతా వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, మణికొండ నాగేశ్వరరావు, బుడిగ ప్రభాకర్, సురేశ్, మురళి, రాము, కోటి, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ ర్యాలీ ముందు నృత్యాలు చేస్తున్న పార్టీ శ్రేణులు

# మూడోసారీ కేసీఆరే ముఖ్యమంత్రి

- దేశంలో తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపిన ఘనత ఆయనదే..
- నేలకొండపల్లి ప్రచారంలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు
- నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు: తాతా
- అభివృద్ధికి మద్దతుగా నిలవండి: బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ

కూసుమంచి (నేలకొండపల్లి), నవంబర్ 16: తెలంగాణలో మూడోసారీ కేసీఆరే ముఖ్యమంత్రి అని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అద్భుతమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపిన ఘనత ఆయనదేనని తేల్చిచెప్పారు. నేలకొండపల్లి మండలంలో గురువారం పర్యటించిన ఆయన.. ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌లతో కలిసి బోదులబండ, చెన్నారం, మండ్రాజుపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగునీరు, తాగునీరు విద్యుత్, విద్య, వైద్య రంగాలతోపాటు మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాల కంటే ముందు వరుసలో ఉందని వివరించారు. ప్రజలందరూ ఈ అభివృద్ధిని గమనించి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికీ అందాయని అన్నారు. వారంతా బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని అన్నారు. ప్రజలంతా తనకు మద్దతుగా నిలవాలని కోరారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు డాక్టర్ చంద్రావతి, తాళ్లూరి జీవన్, మరికంటి ధనలక్ష్మి, యాతాకుల భాస్కర్, ఉన్నం బ్రహ్మయ్య, నంబూరి శాంత, లీలా ప్రసాద్, నాగబండి శ్రీనివాసరావు, నర్సింహారావు, సైదిరెడ్డి పాల్గొన్నారు.



నేలకొండపల్లి ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ

## బీఆర్ఎస్‌తోనే 'పాలేరు' సస్యశ్యామలం: తాతా మధు

కూసుమంచి (నేలకొండపల్లి), నవంబర్ 17: ఉమ్మడి పాలనలో ఎడారి ప్రాంతంగా ఉన్న పాలేరులో కరువును రూపుమాపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు అన్నారు. నేలకొండపల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తరామదాసు ఎత్తిపోతల పథకంతో పాలేరు నియోజకవర్గం సస్యశ్యామలమైందని అన్నారు. ఇప్పుడు గ్రామాల్లోకి టూరిస్టు నేతలు వచ్చి బీఆర్ఎస్‌ను విమర్శిస్తున్నారని, వారు గతంలో పదవిలో ఉండి కూడా నియోజకవర్గానికి ఏమీ చేయలేదని విమర్శించారు. ప్రజలు అలాంటి నేతలను పక్కన పెట్టాలని కోరారు. పేదలకు అండగా ఉండి, వీలైనంత సాయం అందిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ మాట్లాడుతూ.. నాడు బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు సీఎం కేసీఆర్‌ను పొగిడిన వ్యక్తులు, నేడు ఆయనపైనే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి సంభాని మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బానోతు చంద్రావతి, మరికంటి ధనలక్ష్మి, నంబూరి శాంత, లీలా ప్రసాద్, ఉన్నం బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాతా మధు, చిత్రంలో కందాళ, సంభాని